సుఫల
www.aksharamtelugudaily.com
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం, 17 జూలై 2024 పేజీలు : 4




# యువత గురి, సర్పంచ్ కుర్చీ వైపు

- రంగంలోకి దిగేందుకు అనేకమంది ఆసక్తి.
- సామాజిక సేవా కార్యక్రమాలతో జనంతో మమేకం
- నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా యువత ఎదురు చూపులు

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని, పుట్టిన ఊరుకు ఉపకారం చేయాలని భావిస్తుంటారు కొందరు. గతంలో సర్పంచ్ పదవిలో ఎక్కువ మంది నలభై సంవత్సరాలకు పైబడిన వారు మాత్రమే ఉండేవారు. ఎవరైనా యువకులు పోటీ చేయాలని భావించినా ఇంకా నీకు సమయం ఉంది ఇప్పుడే వద్దు అనేవారు,కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. గ్రామంలో సర్పంచ్ గిరి చేయాలని యువతతరం ఎంతో ఆసక్తి కనబరుస్తుంది. మహబూబాబాద్ జిల్లాలోని చాలా గ్రామాల్లో యువత సర్పంచులుగా పదవుల్లో బాధ్యతలు చేపట్టారు. తాజాగా మరికొంత మంది యువత ఉప సర్పంచులుగా, వార్డ్ సభ్యులుగా ఉన్నారు. వీరు సైతం ఈ పదవిని అలంకరించేందుకు సిద్ధమవుతుండడం ప్రస్తుతం సర్పంచ్ పదవికి ప్రాధాన్యత సంతరించుకుంది. సర్పంచులుగా ఎన్నికైతే ఊరికి చేయాల్సిన అభివృద్ధిపై యువత ప్రచారం చేయడంతో జనం వారికే ఆకర్షితులవుతున్నారు .గ్రామ సర్పంచ్ పదవికి అత్యంత ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వ పథకాలతో పాటు, గ్రామంలో ఏ సమావేశం నిర్వహించిన మిగతా2 లో..

# చినుకు పడితే చిత్తడే..!

- రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రమాదం
- పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు
- నరకయాత్రలో ప్రయాణికులు
- అధ్వాన్నంగా మారిన గుంపుల రహదారి

**ఓదెల/ పెద్దపల్లి (అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని చానగొండ గ్రామం నుండి గుంపుల గ్రామం వరకు చిన్నవానికి చెరువును తలపిస్తున్న రోడ్డు ప్రయాణికులకు నరకంగా కనబడుతుంది దినదినగండంగా ప్రయాణం కొనసాగించవలసి వస్తుందని చిన్న వర్షానికి విపరీతంగా రోడ్డుపై నేర్చేరి పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీని కాంట్రాక్టర్ కేవలం మట్టి తొక్కించి వదిలి పెట్టడం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడదని వాహనదారులు ఆయన వ్యక్తం చేస్తున్నారు నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఇందుర్తి జమ్మికుంట రహదారి అత్యంత అధ్వాన స్థితికి చేరుకుంది. ప్రయాణికుల పాలిట నరకం చూపిస్తుంది. రోడ్డు మొత్తం గుంతల మయమై పోయింది. రోడ్డుపైన అనేకచోట్ల వర్షపు నీరు నిలిచి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వారి డ్రైవింగ్

మిగతా 2 లో..



# మానవత్వం ఎటు పోయింది...

- ఆస్తి కోసం కన్న తల్లిని రోడ్డుపైన పడేసిన కుమారులు...
- ఉన్న మూడు ఎకరాల పొలం, ఇంటిని స్వాధీనం చేసుకున్న కుమారులు...
- ఏడ్చుకుంటూ బిక్షాటన చేస్తున్న కన్న తల్లి...



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** గాడేపల్లి నర్సమ్మ భర్త (లేటు )రామయ్య , మహబూబాబాద్ జిల్లా,గార్ల మండలం, జెండా బజార్ కు చెందిన ఈమెకు ముగ్గురు కుమారులు. చిన్నతనం నుంచి పెంచి చదివించి వాళ్లకి పెళ్లిళ్లు చేసి వారి జీవితాన్ని తీర్చిదిద్దిన తల్లిని రోడ్డు పాలు చేసిన కొడుకులు. ఉన్న మూడు ఎకరాల భూమి మరియు ఇల్లు ఉండి కన్నతల్లిని రోడ్డుపాలు చేసి దిక్కుతోచని స్థితిలో కన్నపేకు బంధం కు కుసంతా కనికరం లేకుండా రోడ్డున పడేసిన కొడుకులపై తల్లి బాగోగులు చూడని కుమారులుకు తల్లి ఆస్థి పై ఎలాంటి హక్కు ఉండదని సమాజంలో ఇలాంటి కొడుకులు ఉన్న ఒక్కటే లేకున్నా ఒక్కటే. సమాజంలో వీళ్ళని ఒక రకంగా చూసి సిగ్గులేకుండా ఇలా కూడా ఉంటారా అని నాకు మూడు పూటలా అన్నం మరియు ఉండడానికి మిగతా2 లో..



# నేడే తొలి ఏకాదశి

2లో..

## ఆనందంతో పాటు ఆరోగ్యం...

హిందువుల తొలి పండుగ తొలి ఏకాదశి. ఈ పర్వదినంతోనే మన పండగలు మొదలవుతాయి. వరసగా వినాయక చవితిదసరా దీపావళిసంక్రాంతి పండగలు వస్తాయి. హైందవ సంస్కృతిలో తొలి ఏకాదశికి విశేష స్థానముంది. దీన్ని శయనైకాదశి అని'హరి వాసరంపేలాల పండగఅని కూడా పిలుస్తారు. తొలి ఏకాదశి సందర్భంగాఈ పండగ విశిష్టత పూజా విధానం గురించి తెలుసుకుందాంఒక ఏడాదిలో 24 ఏకాదశుల్లో వస్తాయి. వీటిలో ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశిగాగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై నాలుగు నెలల పాటు శయనిస్తాడు. అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే ప్రబోధినీ ఏకాదశి ఆయన తిరిగి మేల్కొంటాడు. ఈ నాలుగు నెలల్ని చాతుర్మాసాలుగా వ్యవహరిస్తారు. తొలి ఏకాదశి నుంచి 4 నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు. ఈ నాలుగు నెలలు స్వామివారు పాతాళ లోకంలో బలి చక్రవర్తి వద్ద ఉండి కార్తీక పౌర్ణమి నాడు తిరిగి వస్తాడని పురాణగాథ ఒకటి ప్రాచుర్యంలో ఉంది. ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు అధికంగా సంభవించే కాలం కూడా ఇదే. కాబట్టి ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణా నియమాలు ఆచరించాలి. అందువల్ల ఈ కాలంలో పెద్దలు వ్రతాలుపూజలు ఆచరించాలని నిర్దేశించారు. అంటే తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్య పరంగానూ మనకు మేలు చేస్తుందన్నమాట. కృతయుగంలో మురాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలనురుషులను హింసించాడని మరో కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ రాక్షసుడితో శ్రీమహావిష్ణువు వెయ్యేళ్లు పోరాడి, అలసిపోయి ఓ గుహలో విశ్రాంతి తీసుకుంటుండగా శ్రీహరి శరీరం నుంచి ఓ కన్య ఆవిర్భవించిఆ రాక్షసుణ్ని అంతం చేసిందట. ఇందుకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఆ కన్యను వరం కోరుకోమనగా తాను విష్ణుప్రియగా లోకం చేత పూజలు అందుకోవాలని కోరుకుందట. నాటి నుంచి ఆమె ఏకాదశి తిథిగా వ్యవహారంలోకి వచ్చింది. అప్పటి నుంచి సాధువులు, భక్తులు ఏకాదశివ్రతం ఆచరించి విష్ణుసాయుజ్యం పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి.

• ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్)

బ్రెడ్ ప్యాకెట్ లోపల వెంట్రుకలు, చిత్తు కాగితాల

# కలకలం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్షరం న్యూస్ : నార్సింగి పరిధిలోని మోరిన్ బేకరీలో ప్యాక్ చేసిన బ్రెడ్ కవర్ల నుంచి వెంట్రుకలతో పాటు చిత్తు కాగితం కలకలం రేపింది. ఓ కస్టమర్ కొనుగోలు చేసి తింటుండగా నోట్లో విచిత్రమైన పదార్థంగా అనిపించడంతో తీసి చూడగా వెంట్రుకలు దర్శనమిచ్చాయి. వెంట్రుకలతో పాటు కాగితం సైతం దర్శనమిచ్చింది. కవరేజీ చేసే సమయంలో బేకరి నిర్వాహాకులు మీడియాను అడ్డుకున్నారు. అది పేరుకే ఫేమస్ మోరిన్ బేకరీ, తిను బండారాల నాణ్యత మాత్రం డొల్ల అని తేలిపోయింది. దీంతో తక్షణమే చర్యలు తీసుకోవాలని వినియోగదారుడు డిమాండ్ చేశాడు.

# చినుకు పడితే చిత్తడే..!

(మొదటి పేజీ తరువాయి)



నైపుణ్యానికి విషమ పరీక్ష పెడుతోంది. ఏమాత్రం అజాగ్రత్తగా వాహనాన్ని నడిపినా పరలోక ప్రయాణానికి గ్యారెంటీ గా వీసా లభిస్తుంది. సుల్తానాబాద్ జమ్మికుంట రహదారిలో ఒక భాగమైన ఈ రోడ్డు గుంపుల నుండి తనుగుల క్రాసింగ్ వరకు ప్రయాణికులకు చుక్కలు చూపెడుతుంది. నిత్యం ప్రజలు తమ అవసరాల కోసం ఆటోలలో అటు జమ్మికుంటకు ఇటుపక్క పొత్కపల్లి రైల్వే స్టేషన్ కు ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. సుల్తానాబాద్ ఓదెల శ్రీరాంపూర్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో ని వివిధ గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తం నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణిస్తారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ రోడ్డు దారుణంగా చెడిపోయిన స్థితిలోకి చేరింది. ఇప్పుడు వారి ప్రయాణాలు ప్రశ్నార్థకంగా మారాయి. అత్యవసరంగా ఆటోలలో ప్రయాణించాలంటే వీలు కావడం లేదు. కారులో ప్రయాణించాలంటే నరకమే మరి. గుంతల్లో ఇరుక్కుపోయి గమ్యం చేరుకుంటామో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. ఈ రహదారి నిర్మాణం గత ప్రభుత్వ హాయంలోనే ప్రారంభమైనా ఇప్పటికీ పూర్తి కాకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా నిర్మాణం పూర్తి కాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన సమయంలో నాయకులు పోటీలు పడి పాలాభిషేకాలు జరుపుకున్న సందర్భాన్ని గుర్తు చేస్తూ వారిపై మండి పడుతున్నారు. రోడ్డు దుస్థితిపై నోరు మెదపని నాయకుల వైఖరిని తప్పుపడుతూ ఇప్పుడు ఏమైందని ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డుపై నాయకులు తమ కారులను నడిపి ర్యాలీలు నిర్వహించా లని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి వెంటనే ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# డీఎస్సీ విద్యార్థులకు తక్షణమే పరీక్షలు పెట్టాలి..

**- ఆధార్ పార్టీ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ్ గౌడ్..**



**ఖమ్మం/ తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్):** ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు తక్షణమే డీఎస్సీ పరీక్షలు పెట్టి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగులపై ప్రభుత్వం పాశవికంగా ప్రవర్తించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులకు పరీక్షలు పెట్టకపోతే నష్టపోయే ప్రమాదం ఉన్నందునా తక్షణమే పెట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు చేస్తున్న పోరాటాలకు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగులు తమ డిమాండ్లపై పోరాటం చేస్తున్న వారిని ప్రభుత్వం చర్చలకు పిలవకుండా అరెస్టు చేయటం నియంతృత్వ ప్రభుత్వ లక్షణం అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నిరుద్యోగులతో చర్చలు జరపాలని, పరీక్ష వాయిదా విషయాన్నీ పరిశీలించాలని ఆయన కోరారు. నిరుద్యోగులకు తాము నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక మొహరం..

**- ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్)ఖమ్మం:** త్యాగానికి ప్రతీక మొహర్రం అని మాజీ బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. మొహర్రం పండుగ త్యాగం, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానానికి మొహర్రం ప్రతీకగా నిలిచిందంటూ ఆయన పేర్కొన్నారు. మానవజాతిలో త్యాగం ఎంతో గొప్పదని, మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవడమే ఈ వేడుకకు నిజమైన అర్థమని అన్నారు. త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని నామ తెలిపారు.

ఏకదశి పండుగ శుభాకాంక్షలు: ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ నామ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది పొడవునా తెలంగాణ ప్రజల జీవితాల్లో ఆనందాలు నింపే పండుగలకు తొలి ఏకాదశి ఆది పండుగ అని నామ అన్నారు. జిల్లా ప్రజలకు శుభాలను, ఆయురారోగ్యాలను అందించాలని నామ ప్రార్థించారు. జిల్లా ప్రజలకు శుభాలను, ఆయురారోగ్యాలను అందించాలని నామ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పీఠం మండలానికి దక్కేనా..!

**యువజన కాంగ్రెస్ ఎన్నికలకు పోటాపోటీ**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 16(అక్షరం న్యూస్):** తెలంగాణలో యువజన కాంగ్రెస్ ఎన్నికల కోసం ప్రకటన విడుదలై నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. కాగా హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్ష పదవిని ఆశీస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు గట్టి ప్రయత్నం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని భీమదేవరపల్లి మండల యువజన నాయకులు పదవి దక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. మండలం నుండి గతంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేసిన గజ్జెల సురేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి చిదురాల సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఉన్న నారగోని నరేందర్, యువజన కాంగ్రెస్ నేత అనిల్ తో పాటు మరి కొంతమంది పోటీ చేస్తున్నట్లు సమాచారం. ఈనెల 20 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుండగా ఆగస్టు 5 నుండి సెప్టెంబర్ 5 వరకు నూతన సభ్యత్వాలు నమోదు చేసి ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించనున్నారు. నియోజకవర్గంలో అధ్యక్ష పదవి కోసం రేపు కొంత మంది నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతుండగా, చివరిరోజు మరికొందరు నామినేషన్లు వేయడానికి ముహూర్తం ఖరారు చేసుకున్నట్లు తెలుస్తుంది. కాగా హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి భీమదేవరపల్లి మండలాన్ని వరిస్తుందో.. లేదో కాస్త వేచి చూడాలి.

# నేడే తొలి ఏకాదశి..

(మొదటి పేజీ తరువాయి)

అంబరీషుడు,మాంధాతతదితర పురాణ పురుషులు ఏకాదశి వ్రతాన్ని ఆచరించినట్లు రుషులు చెబుతారు. ఏకాదశి పర్వదినాన ఏం చేయాలి. ఏకాదశి రోజున ఉపవాసం ఉండాలి. ఆ రోజు రాత్రంతా జాగరణ చేయాలి. ఈ సమయంలో విష్ణుసహస్రనామ పారాయణ, విష్ణుమూర్తికి సంబంధించిన భాగవతాన్ని చదువుకోవడం లాంటివి చేయాలి. మరుసటి రోజైన ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. తొలి ఏకాదశి రోజున ఆవులను పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని చెబుతారు. తొలి ఏకాదశి నాడు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృదేవతలకు ఎంతో ఇష్టమైనవి. అంతేకాకుండా మనకు జన్మనిచ్చిన పూర్వీకులను పండగ రోజున గుర్తు చేసుకోవడం మన బాధ్యత వాతావరణ పరిస్థితుల్లో మార్పు వచ్చే కాలం కాబట్టి మన శరీరం ఆరోగ్యపరంగా అనేక మార్పులకు లోనవుతుంది. గ్రీష్మ రుతువు ముగిసిన తర్వాత వర్ష రుతువు ప్రారంభమయ్యే కాలంలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతాయి. ఈ సమయంలో శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుంది. అందువల్ల ఈ రోజున ఆలయాల్లో, ఇళ్లలో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా వస్తోంది.

# యువత గురి, సర్పంచ్ కుర్చీ వైపు...

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు ఎవరు వచ్చిన మొదటగా సర్పంచులను సంప్రదిస్తుంటారు. సర్పంచ్ లేనిదే ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరగవు,సర్పంచే గ్రామానికి పెద్దదిక్కుగా ఉంటారు. ప్రస్తుతం యువత సైతం రాజకీయాల్లో రాణించాలని భావిస్తున్నారు. ఇందులో రాణించాలంటే మొదటగా సర్పంచ్ గా పోటీ చేసి గెలిస్తే మండల స్థాయిలో, తర్వాత జిల్లా స్థాయితో పాటు ఉన్నత పదవులను చేపట్టేందుకు అవకాశం ఉంటుందని అనుకుంటున్నారు .ఒకప్పుడు సర్పంచ్ పదవి అంటే యువత అంతగా ఆసక్తి చూపించేవారు కాదు,కానీ మారిన రాజకీయ పరిస్థితులు ప్రభుత్వం నుంచి దండిగా నిధులు వస్తుండటం వాటిని గ్రామ అభివృద్ధికి వినియోగిస్తూ అభివృద్ధి చేస్తే మంచి పేరు సంపాదించవచ్చని ఆలోచనతో అనేకమంది ఆసక్తి కనబరుస్తున్నారని తెలుస్తుంది. ఒక్కొక్కరు ఒక్కొక్క రీతిన ఆలోచన చేస్తూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన అభివృద్ధి పనులతో వారి గ్రామాలను స్వయంగా అభివృద్ధి చేస్తున్నారు. వీరిలో మిగతా యువతలలో ఈపదవిపై ఉత్సాహం పెరిగేందుకు కారణం అవుతుంది .గార్ల మండలంలోని ఇరవై గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న యువత చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ గ్రామస్తుల నోట్లో నాలుకగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యువకులు గ్రామస్తుల మద్దతుతో రాజకీయాల్లోనూ రాణించేందుకు సంసిద్ధులవుతున్నారు .ఈక్రమంలోనే తొలుత సర్పంచ్ కుర్చీ కి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోవడంతో యువత సర్పంచి పదవి నోటిఫికేషన్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటినుంచే అనేకమంది పదవిపై కన్నేశారు. ఇప్పటికే గ్రామాల్లో తాము పోటీలో ఉంటామని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు. కొందరైతే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రచారాలు చేస్తూ సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున ఆ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో గ్రామాలలో రిజర్వేషన్లు ఎవర్ని వరిస్తాయో చూడాలి మరి.

### ప్రజాస్వామ్యంలో అవినీతి లేని పరిపాలన యువతతోనే సాధ్యం...

రిజర్వేషన్లు అనుకూలిస్తే గ్రామాల్లోని యువత ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందాలని భావిస్తున్నారు. రాజకీయాలలోకి వచ్చి ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని నేటి యువత కోరుకుంటుంది. యువత తీసుకునే నిర్ణయాలతో జీవితాల్లో వెలుగులు తీసుకురావచ్చు. ముఖ్యంగా యువత గ్రామాల అభివృద్ధి చేయొచ్చు. ఉక్కు,విద్యుత్ కండలు కలిగిన యువత దేన్నైనా సాధించగలదు. ప్రజాస్వామ్యంలో ప్రజలను పాలించేవారు అవినీతి లేని పరిపాలన నేటి యువతతోనే సాధ్యం అని గ్రామాల్లోని ప్రజలు భావిస్తున్నారు.

# మానవత్వం ఎటు పోయింది...

(మొదటి పేజీ తరువాయి)

ఇల్లు సౌకర్యం కల్పించాలని కోరిన కన్న తల్లి.ఆమె మాట్లాడుతూ తనకు ఉన్న మూడు ఎకరాలు, ఇల్లు, ఇంటి స్థలం, పంచుకొని ప్రతి నెలకు ఒకరు నా బాగోగులు చూసుకుంటామని చెప్పి ఇల్లు, స్థలం, పొలం పంచుకున్నారు. తరవాత నుంచి తనను రోడ్డుపై పడేసినారని కన్నీటి పర్యం అయ్యారు.తన నివాసం కొరకు ఉన్న ఒక గదిని ని ఈ మధ్యనే కులగొట్టారు. తను నివాసం ఉండే విధి లో ఉన్న పెద్ద మనషుల వద్దకు వెళ్లి గోడు చెప్పుకున్న ఎవరు పట్టించుకోవట్లేదు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన పోలీస్ వారు చిన్న చిట్టీ ముక్క ఇచ్చి పంపించారు ఇంతవరుకు పరిస్కారం దొరకలేదు మొన్న నా దగ్గర ఉన్న చెవి దిద్దులు, మేడలో ఉన్న గొలుసు, డబ్బులని తన రెండో కొడుకు రాజేష్ తీసుకొని కొట్టి వెళ్ళిపోయాడు కావున గార్ల మండల పెద్దలు,రాజకీయ నాయకులు, మీడియా మిత్రులు,పోలీస్ వారు ఆ తల్లికి న్యాయం చేయాలని కోరారు.

# భేషరతుగా రైతుల రుణాన్ని మాఫీ చేయాలి

**-రైతుభరోసా అర్హత 15 ఎకరాలకు పరిమితిని నిర్ణయించాలి...**

**- ఏఐకెఎస్ జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం...**



**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై16/అక్షరం న్యూస్ :** రైతులు తీసుకున్న రుణాలపై ఎలాంటి పరిమితులు విధించకుండా పూర్తి స్థాయిలో ఒకే దఫా రుణాలు మాఫీ చేయాలనీ, రైతు భరోసా అర్హత పరిమితిని 15 ఎకరాలకు పెంచాలని ఏఐకెఎస్ అనుబంధ తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకెఎస్ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం జరిగిన జిల్లా నూతన కార్యవర్గ తొలి సమావేశంలో అయన మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైందికాదని, రేషన్ కార్డు నిబందను తొలగించి ప్రతిఒక్కరికి రుణమాఫీ చేయాలని కోరారు. కౌలు రైతులకు సరైన గుర్తింపు లేకపోవడంతో ఆర్ధికంగా నష్టపోతున్నారని, వీరి ని గుర్తించి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కౌలురైతులకు కూడా రైతుబంధు అమలు చేయడంతోపాటు రుణాలు అందించాలని కోరారు. సాగులో ఉన్న పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. డాక్టర్ స్వామినాధన్ కమిషన్ సిఫారసు మేరకు రైతులకు గిట్టు బాటు ధర అమలు చేయాలనీ కోరారు. వ్యవసాయ యంత్రాలు, పురుగుమందులు పూర్తిస్థాయిలో సబ్సిడీ అందించాలని కోరారు. భూముల సర్వే చేపట్టి రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్ రావు, చంద్రగిరి శ్రీనివాసరావు, పూర్ణచందర్ రావు, కుమారి హన్మంతరావు, తాళ్లూరి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ రికవరిని తక్షణం రద్దు చేయాలి

**- చేతనైతే సాయం చేయాలి కానీ అడ్డగోలు నిర్ణయాలతో ఇబ్బంది పెట్టడం సరికాదు..**

**- ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయకుమార్..**

**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై16/అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వదిలి పెట్టి కేసిఆర్ వృద్దులకు ఇచ్చిన ఆసరా పెన్షన్ రికవరిని వెంటనే నిలుపదల చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయకుమార్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చేతనైతే సాయం చేయాలి కానీ... ఇలా రికవరీల పేరుతో అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని వృద్ధులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, రికవరీని నిలుపుదల చేయడం కాదు పూర్తిగా రద్దు వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితపు చివరి అంచుల్లో ఉన్న వృద్ధులకు పెద్దకొడుకులా పించన్ ద్వారా చేయూతనందించారన్నారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. వృద్దుల నోటికాడ కూడు లాక్కునేందుకు చర్యలు చేపట్టడం సిగ్గుచేటన్నారు. పించను పైసలు పెంచుతామని చెప్పి వృద్దుల వద్ద రికవరీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో "ఒక్క వృద్దులే కాదు రైతుబందు, ఆర్థిక సాయం, రైతులు స్కాలర్షిప్లు, రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు, జాబ్ క్యాలెండర్ రాక నిరుద్యోగులు, సమయానికి జీతాలు రాక ఉద్యోగులు ఇలా అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతురన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ కాస్తా బాధల తెలంగాణా గా మారిందని ఎద్దేవా చేశారు. వేల కోట్లు స్కాంలు చేసే రాజకీయ నాయకులు, బడా బాబులను వదిలిపెట్టి నెలకు రెండు మూడు వేలు పించను తీసుకునే వృద్ధుల వద్ద రికవరీల పేరుతో వసూళ్లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పింఛన్ రకవరీని తాత్కాలికంగా



నిలుపుదల చేయడం కాదని, తక్షణం రద్దుచేసి కొంతమంది వృద్ధుల రికవరీ చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు మారెల్లి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# చిన్న చిన్న వర్షాలకే చెరువులా మైమరిపిస్తున్న రోడ్లు






**- ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్న స్థానికులు...**

**- గత కొన్నేళ్లగా ఈ రోడ్డు గుంతలతో దర్శనమిస్తోంది...**

**- మార్గాల్లో రాకపోకలు సాగించే పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు...**

**- రోడ్డు పరిస్థితులపై అధికారులు దృష్ట సారించిన దాఖలాలు లేవు...**

**- కొత్త రోడ్లు ఎలాగో వెయ్యరు కనీసం మరమ్మతులైనా చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 16/అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న చిన్న చిన్న వర్షాలకు రోడ్లన్నీ చెరువులను మైమరిపిస్తున్నాయి. మండల పరిధిలో స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంక్ రోడ్డులో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షపు నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. అదే నేతాజీ నగర్ రోడ్ లో మీసేవ కేంద్రం మరియు మసీద్ ఉండడంతో మీ సేవ కేంద్రానికి వెళ్లే ప్రజలకు, మసీదుకు వెళ్లే భక్తులకు ప్రజలకు చిన్న చిన్న వర్షాలకే రోడ్లు అస్తవ్యస్తంగా మారి ఇబ్బంది కరంగా ఏర్పడుతున్నాయి. గత కొన్నేళ్ల నుంచి అదే పరిస్థితుల్లో ఈ రోడ్డు గుంతలతో దర్శనమిస్తోంది. చిన్నపాటి వర్షాని కి నీరంతా చేరి, ఈ రోడ్లలో ప్రయాణం చేయాలంటే నరకం అనుభవిస్తున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకాళ్లలోతు నీరు నిలువ ఉంటుందని వాపోతున్నారు. దీంతో ఈ మార్గాల్లో రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. స్థానిక గ్రామీణ వికాస్ బ్యాంకు, మసీద్,మీసేవ కేంద్రానికి, మినీ బ్యాంక్, మెడికల్ షాప్ లు అన్ని ఒకే దగ్గర ఉండటం అలాగే మహబూబాబాద్ టు భద్రాచలం ప్రధాన రహదారికి సమీపంలోనే ఉండడంతో ఈ ప్రదేశం ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉంటుంది. గతంలో ఈ రోడ్డు పరిస్థితులపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం దృష్టి సారించిన దాఖలాలు లేవని,కొత్త రోడ్లు ఎలాగో వెయ్యరు కనీసం పాడైన రోడ్లకైనా మరమ్మతులైనా చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మరి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి

## స్టార్ జూనియర్స్ -స్టార్ సీనియర్స్ -2024




**జ్యోతి నగర్ జూలై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీకి చెందిన ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోస్కూల్ లెవెల్, మండలం లెవెల్, జిల్లా లెవెల్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ నిర్వాహకులు మహేష్ తెలిపారు. పోటీలకు ఇప్పుడే పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.అర్హత :5 వ తరగతి నుండి పీజీ వరకు....ఒఓపెన్ కేటగిరి లో అప్లై చేసుకున్న వారికీ ఏదైనా ప్రముఖ హాల్ లో పోటీలు నిర్వహించబడును.పోటీలలలో గెలుపొందిన విజేతలకు :కేటగిరి వారిగా :ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతుల తో పాటు ప్రోత్సాహక బహుమతులు ప్రధానోత్సవం ప్రముఖుల చేతుల మీదుగా జరుగును.చపాల్గొన ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం ప్రధానోత్సవం జరుగును. ఇంకా వివరాల కోసం ఈ ఫోన్ నెంబర్లకు :9704652590,9494354773. సంప్రదించాలని ఆయన కోరారు.

## దేశంలోనే తొలి త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందిన త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణ

**- దేశానికి గర్వకారణమని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు**



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 16 అక్షరం న్యూస్:** 2020లో అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ రచించి, చెన్నై సంస్థ ద్వారా ప్రచురణ చేసిన దేశంలోనే తొలి త్రీడి డ్రాయింగ్ పుస్తకానికి కాపీరైట్ హక్కులు పొందారు. భారతదేశపు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, కాపీరైట్ సంస్థ అధికారులు, కృష్ణ కి కాపీరైట్ రిజిస్టర్ అధికారి జారీ చేసిన అధికారిక ధ్రువపత్రాన్ని పంపారు. దేశం గర్వపడేలా త్రీడీ ఆర్ట్ పట్ల కృష్ణ చేస్తున్న కృషిని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ పుస్తకం తను దేశానికి తన వంతుగా చేసిన ఒక బాధ్యత, సేవ అని, తనకు కాపీరైట్ హక్కులు రావడం చాలా గర్వంగా ఉందని, దేశంలో త్రీడి ఆర్ట్ అభివృద్ధికిది తొలి అడుగని త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ అభిప్రాయ పడ్డారు.

## 3 సంవత్సరాల పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించండి

**- ప్రారంభమైన అమ్మ మాట.. అంగన్వాడి బాట**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 16(అక్షరం న్యూస్):** భీమదేవరపల్లి మండలంలోని 3 సంవత్సరాల చిన్నపిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్.సుశీల తల్లిదండ్రులను కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల నమోదు కై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం మండలంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీలు ర్యాలీ చేపట్టారు. అనంతరం సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు ప్రీ ప్రైమరీ స్కూల్ గా అప్డేట్ చేయబడ్డాయని, చిన్నపిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. చిన్నపిల్లల పాఠ్య ప్రణాళిక అంశాలు, బోధన విధానం, పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. తల్లిదండ్రులు మూడు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.